క్లుప్తంగా

కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే

తాడూరు: మండలంలోని చెర్ల ఇటిక్యాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే బుధవారం కొనసాగింది. ఎంపీడీఓ బ్రహ్మచారి సర్వేను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ప్రజాపాలనలో భాగంగా వచ్చిన దరఖాస్తుల ఆధారంగా వివరాలు యాప్‌లో నమోదు చేయాలన్నారు. ఏపీఎం శేఖర్, పంచాయతీ కార్యదర్శి శివకృష్ణ, సీసీలు పద్మజ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

వెల్దండ: మండలలోని రాచూర్‌తండాలో మూడావత్ రవినాయక్ మంగళవారం ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన విషయం విధితమే. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ప్రభుత్వం పరంగా కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు మోతీలాల్‌నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్లు మట్ట వెంకటయ్యగౌడ్, సంజీవ్‌కుమార్, నాయకులు పర్వత్‌రెడ్డి, గున్నేలు శ్రీను, ప్రశాంత్‌రెడ్డి ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ

మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన గంగాపురం యాదగిరికి సీఎంఆర్‌ఎఫ్ ద్వారా మంజూరైన రూ.19 వేల చెక్కును ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు.

పర్సు అప్పగింత

కల్వకుర్తిరూరల్: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఉన్న బస్‌పాస్ కౌంటర్ వద్ద పర్సును ఓ మహిళ మరిచిపోయింది. కండక్టర్ మల్లయ్య పర్సును గమనించి అందులో రూ.4వేలతో పాటు ఫోన్ బుక్ ఉంది. పర్సులో ఉన్న ఫోన్ నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నారు. మండలంలోని లింగసానిపల్లి గ్రామానికి చెందిన మహిళగా గుర్తించారు. బుధవారం పర్సును బాధిత మహిళకు అప్పగించారు. కండక్టర్ మల్లయ్యను డిపో మేనేజర్ సుభాషిని అభినందించారు. కార్యక్రమంలో కంట్రోలర్ తిరుపతయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

గురుస్వామికి ఘన నివాళి




తెలకపల్లి: మండల కేంద్రానికి చెందిన నారాయణరాజు స్వామి మంగళవారం రాత్రి మృతిచెందాడు. 30 సంవత్సరాలుగా ఎంతో మందికి ఆంజనేయ మాలధారణ చేసి భక్తి మార్గంలో నడిపించిన గురుస్వామి నారాయణరాజు సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు రమేష్, స్వామి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కమిటీలో ఇద్దరికి చోటు

కల్వకుర్తిరూరల్: ఇటీవల నిర్వహించిన టీఎస్‌యూపీఎస్ నాగర్‌కర్నూల్ జిల్లా మహాసభలో ఏర్పాటు చేసిన జిల్లా కమిటీలో కల్వకుర్తి మండలం నుంచి ఇద్దరికి దక్కింది. జిల్లా కోశాధికారిగా బాలరాజు, జిల్లా కార్యదర్శిగా నెహ్రూ ప్రసాద్‌లు ఎంపిక కాగా మహిళా కార్యదర్శిగా శశికళాదేవిని ఎంపికయ్యారు. ఈ సందర్భంగా బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి నిజాయితీగా పనిచేస్తామన్నారు. మండల కార్యదర్శి రాజు, ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, కోశాధికారి సత్యనారాయణగౌడ్ వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

మర్రి జనార్దన్‌రెడ్డికి పరామర్శ



తిమ్మాజిపేట: ఇటీవల మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి తండ్రి మర్రి జంగిరెడ్డి మృతిచెందడంతో స్వగ్రామం నేరళ్లపల్లిలో బుధవారం పలువురు పరామర్శించారు. మర్రి జంగిరెడ్డి చిత్రపటానికి రెడ్డి సంఘం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. సుధాకర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, పలువురు రెడ్డి సంఘం సభ్యులు, కొండా మనెమ్మ, నాగేష్ ఉన్నారు.

రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు విద్యార్థిని ఎంపిక

తాడూరు: రాష్ట్రస్థాయి మార్షల్‌ఆర్ట్స్ క్రీడా పోటీల్లో తాడూరు కేజీబీవీ విద్యార్థిని మాధురి ఎంపికైనట్లు కరాటే మాస్టర్ ఎర్రోళ్ల వెంకటస్వామి తెలిపారు. జిల్లా కేంద్రంలో డిసెంబర్ 25న సీఎం కప్ క్రీడా పోటీల్లో భాగంగా పాల్గొన్న విద్యార్థిని మాధురి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైంది. బుధవారం పాఠశాలలో కేజీబీవీ ఎస్‌ఓ విజయ, ఉపాధ్యాయులు మాస్టర్ వెంకస్వామిని, విద్యార్థినిని అభినందించారు. రాష్ట్రస్థాయిలో చక్కటి ప్రతిభ కనబరిచి జిల్లాకు పతకాలు తీసుకురావాలని ఆకాంక్షించారు.



అచ్చంపేటలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



తాడూరులో ..



మన్ననూరులో ..

ప్రేమకు ప్రతిరూపం ఏసుక్రీస్తు

సాక్షి, నెట్‌వర్క్: ప్రేమకు, ఆప్యాయతకు ప్రతిరూపం ఏసుక్రీస్తు అని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. బుధవారం కల్వకుర్తి మండలంలోని మార్చాల నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఆయన హాజరయ్యారు. సూర్యలత కాటన్ మిల్ వద్ద ఉన్న చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పట్టణంలోని ఎంబీ వార్కంటిన్ మెమోరియల్ చర్చి క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

■ కొల్లాపూర్ పట్టణంలోని ఎంబీ బేతేలు చర్చి, సెయింట్‌మేరీస్ చర్చి, క్రీస్తు ప్రార్థనా మందిరం, పెంతెకోస్తు చర్చితో పాటు కుడికిల్ల, ఎల్లూరు, చింతలపల్లి, ఎన్మన్‌బెట్ల, క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. క్రిస్మస్ విశిష్టతను పాస్టర్లు వివరించారు. క్రిస్మస్ కేకును కట్‌చేశారు. శాంతాక్లాజ్ వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు.

■ ఉప్పునుంతల ఎంబీ చర్చిలో పాస్టర్లు ప్రశాంత్, బి మార్క్‌లు క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. భక్తి గీతాలను ఆలపించారు. కేక్‌ను కట్‌చేసి పంచిపెట్టారు. మహిళలు అధికసంఖ్యలో హాజరయ్యారు. సంతోషాన్ని పంచుకున్నారు.

■ ఊర్కొండ చర్చిలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పలువురు రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు పండుగ శుభాకాంక్షలు చెప్పారు.

■ అమ్రాబాద్, పదర తో పాటు మండలంలోని కుమ్మరోనిపల్లి, చింతలోనిపల్లి, తిర్మలాపూర్(బీకే), పదర మండలంలోని మారడగు,పెట్రాల్‌చేన్‌పెంట తదితర గ్రామాలలోని చర్చిలను ప్రత్యేకంగా అలంకరించారు. పిల్లలకు, పెద్దలకు స్వీట్లు, చాక్లెట్లు పంచారు. చర్చిలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

■ తాడూరు మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో బుధవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు.

■ చారకొండ మండలంలోని గోకారం, జూపల్లి తదితర గ్రామాల్లో క్రైస్తవులు సామూహికంగా ప్రార్థనలు చేశారు.

■ దోమలపెంట, ఈగలపెంటలలో చర్చిలలో క్రిస్మస్ సందేశాన్ని వినిపించారు. క్రైస్తవుల ఇళ్ల వద్ద క్రిస్మస్ ట్రీ, స్టార్ గుర్తులను ఏర్పాటు చేసుకున్నారు.

■ తిమ్మాజిపేటలోని హోలిషాలేం చర్చిలో ఏసు జన్మదినం పురస్కరించుకొని కేక్ కట్ చేశారు. గుమ్మకొండ, మారేపల్లి, బుద్దసముద్రం, మరికల్ గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.

■ పెద్దకొత్తపల్లి వెన్నచర్లలో క్రిస్మస్ సందర్భంగా మాజీ ఎంపీపీ సూర్యప్రతాప్‌గౌడ్ కేక్ కట్ చేశారు.

■ వెల్దండ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో క్రిస్మస్ వేడుకల పురస్కరించుకొని ఎంబీ నజరేత్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

■ మన్ననూరులో క్రిస్మస్ పురస్కరించుకొని చర్చీలను విద్యుద్దీపాలతో అలంకరించారు. పాస్టర్లు శాంతి సందేశాలను చదివి వినిపించారు. అనంతరం సహపంక్తి భోజనాలు, అన్నదానం కార్యక్రమాలు నిర్వహించారు.

■ కోడేరు మండల కేంద్రంతో పాటు రాజాపూర్, ఎత్తం, మైలారం, ఖానాపూర్, పస్పుల, ముత్తిరెడ్డిపల్లి, తదితర గ్రామాల్లో ఘనంగా కిస్మస్ వేడుకలను నిర్వహించారు. బేతల్‌గాస్పెల్ చర్చిలో పాస్టర్ నవనీతం, పస్పులలో ఎజ్రా, ఖానాపూర్‌లో అబ్రహం ఆధ్వర్యంలో ప్రత్యేక పార్థనలు చేసి కేక్ కట్ చేశారు.

■ అచ్చంపేట పట్టణంలోని పలు చర్చీలలో డాక్టర్ అనురాధ, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

■ తెలకపల్లితో పాటు వట్టిపల్లి, గౌతమ్‌పల్లి, గడ్డంపల్లి, తాళ్లపల్లి తదితర గ్రామాలలో చర్చిల వద్ద పాస్టర్‌లు ప్రార్థనలు నిర్వహించారు. శుభాకాంక్షలు తెలిపారు.



కల్వకుర్తి పట్టణంలోని ఎంబీ చర్చిలో కేక్ కట్‌చేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఊర్కొండ చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు



వెల్దండలో ..



పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్లలో..

కురుమూర్తిస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే వంశీకృష్ణ



కురుమూర్తిస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే వంశీకృష్ణ

చిన్నచింతకుంట: మండలంలోని అమ్మాపురం కురుమూర్తిస్వామిని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ బుధవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికి శాలువాలతో సత్కరించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజ లు చేశారు. అయ్యప్ప మాల ధరించిన సందర్భంగా అయ్యప్ప మాలధారుల బృందంతో కలిసి స్వామివారిని దర్శించుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆయన వెంట కురుమూర్తి స్వామి ఆలయ చైర్మన్ గోవర్దన్‌రెడ్డి తదితరులున్నారు.

ఎమ్మెల్యేకు వినతి

అచ్చంపేట/అచ్చంపేట రూరల్: ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం కాంట్రాక్టు ఉపాధ్యాయులు అచ్చంపేట క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్టు ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు ఎస్.రాజ్‌గోపాల్ మాట్లాడుతూ 20 ఏళ్లుగా జిల్లాలో 58 మంది సీఆర్‌టీలు పనిచేస్తున్నారని వారికి కనీస వేతనం, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. ప్రతి నెల గ్రీన్ చానెల్ ద్వారా ఒకటో తేదీన జీతాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. మహిళా టీచర్లకు మెటర్నరీ సెలవులు 180 రోజులు మంజూరు చేయాలని, రావాల్సిన 3 నెలల బకాయిలు చెల్లించాలన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా ఎస్.రాజగోపాల్, ప్రధాన కార్యదర్శిగా విజయలక్ష్మి, ఉపాధ్యక్షుడిగా రాజేష్, స్టీరింగ్ కమిటీ సభ్యులుగా ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులుగా నాగజ్యోతి, రేణుక, అనురాధ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

శుద్ధజలంతో ఆరోగ్యం

చారకొండ: ప్రతిరోజు శుద్ధజలం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. మండలంలోని శేరి అప్పారెడ్డిపల్లిలో బుధవారం హైదరాబాద్ హబ్సిగూడ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటును ఆయన ప్రారంభించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్లాంట్ ఏర్పాటుకు గదిని నిర్మించిన దాత గ్రామానికి చెందిన చల్లా రాంరెడ్డిని అభినందించారు. మినరల్ వాటర్ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. ప్లాంట్ ఏర్పాటు చేసిన ఫౌండేషన్ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగారెడ్డి, కోలుకుల పల్లి మాజీ సర్పంచ్ కిషన్ రెడ్డి, కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్ మేనజర్ రమేష్, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస రావు, సభ్యులు ముజీబ్ తిరుమల్ నాయుడు, సంతోష్, రాంరెడ్డి, సూర్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



శుద్ధజలం పంపిణీ చేస్తున్న చల్లా వంశీచంద్‌రెడ్డి

యాదవ సంఘం కార్యవర్గం ఎన్నిక



అచ్చంపేట: నియోజకవర్గ యాదవ సంఘం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆకనమోని కాశన్న యాదవ్, ఉపాధ్యక్షుడిగా గడ్డం పర్వతాలు, లక్ష్మణ్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా బెల్లి బాల్‌రాజు, జబ్బు వెంకటేష్, కోశాధికారిగా నరేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా మహేష్, గౌరవ సలహాదారులగా గుండాల చంద్రమోహన్, జబ్బు నర్సయ్య యాదవ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఏఆర్ కానిస్టేబుల్‌కు ఘన నివాళి



నాగర్‌కర్నూల్ క్రైం: ద్విచక్రవాహనంపై నుంచి కిందపడి తీవ్రగాయాలై మృతిచెందిన ఏఆర్ కానిస్టేబుల్ రామస్వామి అంత్యక్రియలను బుధవారం జిల్లా కేంద్రంలో పోలీసు లాంఛనాలతో నిర్వహించారు. మంగళవారం జిల్లాకేంద్రంలోని జనరల్ ఆస్పత్రిలో మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం అనంతరం శ్రీనగర్‌కాలనీలోని స్వగృహానికి మృతదేహాన్ని తీసుకొచ్చారు. అంత్యక్రియలకు జిల్లా అదనపు ఎస్పీ రామేశ్వర్ హాజరై నివాళులర్పించారు.

భక్తిశ్రద్ధలతో పడిపూజ



కల్వకుర్తిరూరల్: పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో బుధవారం అయ్యప్ప మహాపడిపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. డివిజన్ పరిధిలోని అయ్యప్ప స్వాములు మహాపడిపూజకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం స్వాములకు, భక్తులకు భోజన సదుపాయం కల్పించారు.

బూత్ కమిటీ ఎన్నిక

బిజినేపల్లి: మండలంలోని నందివడ్డెమాన్‌లో నాగర్‌కర్నూల్ నియోజకవర్గం బూత్ కమిటీలను బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామంలోని 56, 57, 58, 59, 60 బూత్‌లకు సంబంధించి కమిటీలను ఎన్నుకున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు గుమ్మకొండ భూషయ్య తెలిపారు. కార్యక్రమంలో రఘుబాబు, బాలస్వామి, కడారి కృష్ణ, సుధాకర్, రమేష్, శ్రీరాములు పాల్గొన్నారు.

డాక్టర్ చైతన్యకు సన్మానం



అచ్చంపేట రూరల్: జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన అచ్చంపేటకు చెందిన సురక్ష పీపుల్స్ హాస్పిటల్ డాక్టర్ సీపీ చైతన్యను పలు సంఘాల నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఇటీవల ఆగ్రాలో జరిగిన జాతీయ సదస్సులో సర్జరీకి సంబంధించి సైంటిఫిక్ పేపర్‌ను ఆయన సమర్పించారు. పేగులు, క్లోమగ్రంధికి ప్రపంచంలో మొదటిసారిగా ఆ రోగాలకు మందులతో నయం చేయవచ్చని వివరించారు. జాతీయ స్థాయిలో నల్లమల ప్రాంతానికి పేరు తీసుకొచ్చిన డాక్టర్ చైతన్యను పలువురు అభినందించారు. సన్మానం చేసిన వారిలో విద్యుత్‌శాఖ ఏఈ ఆంజనేయులు, వెంకటేష్, రవీందర్, మనోహర్, శ్రీనివాస్ ఉన్నారు.

జ్ఞాన దినోత్సవ సభను విజయవంతం చేద్దాం



నాగర్‌కర్నూల్‌రూరల్: హన్మకొండ జిల్లా పరకాలలో ఎంఎన్‌రావు ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే జ్ఞాన దినోత్సవ సభను విజయవంతం చేద్దామని స్వేరోస్ జిల్లా కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ పిలుపునిచ్చారు. బుధవారం బుధవారం స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో జ్ఞాన దినోత్సవ సభకు సంబంధించి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 3న స్వేరోస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయ్‌పూలే జయంతి, జ్ఞాన దినోత్స సభ నిర్వహిస్తునట్లు పేర్కొన్నారు. దేశంలో ఎన్నో అవమానాలను, వేధింపులను, దాడులను ఎదుర్కొని ఆడపిల్లలను విద్య వైపు నడిపించిన మహాయోధురాలు సావిత్రిబాయ్ పూలే అని కొనియాడారు. కోట్లాదిమంది ఆడపిల్లలు ఆమె చూపిన జ్ఞానోదయంతో చదువుకొని చైతన్యవంతులయ్యారన్నారు. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మబ్బురాము, సోషల్‌మీడియా కమాండర్ సంపత్‌కుమార్, అచ్చంపేట అసెంబ్లీ అధ్యక్షుడు కృష్ణ, తెలకపల్లి మండల అధ్యక్షుడు ధర్మరాజు, నాయకులు బాలకృష్ణ, శివ, శ్రీకాంత్, రేణయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

మనుధర్మ శాస్త్ర ప్రతుల దహనం

అచ్చంపేట: పట్టణంలోని అంబేడ్కర్ చౌరస్తాలో బుధవారం కుల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్ర ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర నాయకుడు ముద్దునూరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలు సాధిద్దామన్నారు. ఆధునిక యుగంలో కూడా ఇప్పటికి తోటి మనిషిని మనిషిగా చూడకపోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో పాలమూరు అధ్యయన వేదిక నాయకులు నారాయణ, ప్రధానోపాధ్యాయులు విజయ్‌మోహన్, తెలంగాణ నిర్వాసిత వ్యతిరేక పోరం నాయకులు గోరటి అనిల్‌కుమార్, డీటీఎఫ్ రాష్ట్ర నాయకుడు జక్క రామస్వామి, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా–కో ఆర్డినేటర్ ఎడ్ల సుల్తాన్, మైలారం గుట్ట పరిరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి గడ్డం దేవస్వామి, కిన్నెరు పాండు, అంతయ్య, అలేరు కృష్ణ,పాండు, సుధాకర్, చంద్రోశేఖర్, జగన్, శివకుమార్, గణేష్ తదిరతులు పాల్గొన్నారు.



మనుధర్మశాస్త్ర పత్రులు దహనం చేస్తున్న కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు

చెత్తాచెదారం తొలగింపు

తెలకపల్లి: మండల కేంద్రంలోని పెద్ద చెరువు వద్ద తూములో పేరుకుపోయిన చెత్తాచెదారంతో సాగు నీటి సరఫరాకు ఆటంకం ఏర్పడింది. చెరువు కింద ఉన్న రైతులు వరిపంటను సాగు చేసేందుకు మండె అలకడంతో సాగునీరు రాక ఇబ్బందులు ఏర్పడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. ఈ మేరకు మూడు రోజుల నుంచి ఇరిగేషన్ జిల్లా అధికారులు చెరువు వద్ద స్థానిక కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్లపల్లి యాదయ్య ఆధ్వర్యంలో మత్స్యకార సంఘం కార్మికుల సహాయంతో చెరువులోని చెత్తను తొలగించారు. ఈ విషయమై ఎమ్మెల్యేకు, ఇరిగేషన్ అధికారులకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నారాయణరెడ్డి, దేవదానం, కుమ్మరి నారాయణ, శేఖరయ్య, శివ, ఫరీద్, రాముడు తదితరులు పాల్గొన్నారు.



తూము వద్ద చెత్తను తొలగిస్తున్న గ్రామస్తులు

భారతరత్న వాజ్‌పేయి జీవితం ఆదర్శం

కొల్లాపూర్: భారతరత్న, మాజీ ప్రధాని అటల్‌బీహారీ వాజ్‌పేయి జీవితం ఆదర్శమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎల్లేని సుధాకర్‌రావు అన్నారు. బుధవారం పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సుధాకర్‌రావు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి శ్వాస విడిచేవరకు పాటుపడ్డారన్నారు. శేఖర్‌గౌడ్, సందురమేష్, భరత్‌చంద్ర, కడ్తాల కృష్ణ, గువ్వలి వెంకటయ్య, ధనుంజయగౌడ్, నారాయణ, సాయి కృష్ణగౌడ్, శివకృష్ణ, పరమేష్ తదితరులు ఉన్నారు.

రక్తదానం చేసిన ఆచారి

వెల్దండ: మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి మండలంలోని కుప్పగండ్లలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానం శిబిరంలో మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు ఆచారి రక్తదానం చేశారు. క్యాంప్ చైర్మన్ లయన్ మట్ట మధన్‌గౌడు, క్లబ్ అధ్యక్షుడు లయన్ పసుల లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ శారదమ్మ, కండె హరిప్రసాద్, జనార్దన్‌రెడ్డి, పరమేష్‌గౌడ్, రామచెంద్రారెడ్డి, పీఆర్‌ఓ పాషా, యాదగిరి, శేఖర్‌రెడ్డి, జంగయ్యాయాదవ్, విష్ణుగౌడు, తదితరులు ఉన్నారు.

వాజ్‌పేయికి ఘన నివాళి

బిజినేపల్లి: బీజేపీ మండల అధ్యక్షుడు గుమ్మకొండ భూషయ్య ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నారాయణాచారి, జాకీర్ హుస్సేన్, సుధాకర్, రఘుబాబు, బాలస్వామి, కడారి కృష్ణ, శ్రీరాములు, పర్వతాలు, మల్లేష్, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

అమ్రాబాద్: మండల కేంద్రంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతి సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగిశెట్టి నాగరాజు, మండల అధ్యక్షుడు గోలి రాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అజాతశత్రువు..

కల్వకుర్తిరూరల్: భారతరత్న అటల్ బీహారి వాజ్‌పేయి అజాత శత్రువు బీజేపీ పట్టణ అధ్యక్షుడు నర్సింహ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దుర్గాప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని బీజేపీ వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. నాయకులు రాంచంద్రారెడ్డి, కృష్ణాగౌడ్, శేఖర్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, రాంభూపాల్‌రెడ్డి, రవిగౌడ్, బాబిదేవ్, రాజశేకర్, పర్వతాలు, సాయి, చింటు తదితరులు ఉన్నారు.



కొల్లాపూర్‌లో నివాళులర్పిస్తున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావు తదితరులు



బిజినేపల్లిలో..



కల్వకుర్తిలో..